గోపురం నిర్మాణానికి విరాళం

గోపురం నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్, ఆలయ కమిటీ సభ్యులు

ఎదులాపురం, ఫిబ్రవరి 18 : ఆదిలాబాద్‌లోని కైలాస్‌నగర్‌లో గల పెద్ద పోచమ్మ తల్లి ఆలయ గోపుర నిర్మాణానికి దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ రూ.51వేలు విరాళాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గోపుర నిర్మాణానికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు దుర్గం శేఖర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు మామిడి లక్ష్మణ్, అధ్యక్షుడు గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు సురేశ్, ఉపకార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేందర్, ట్రస్ట్ సభ్యులు మహేందర్, మోహన్, రఘునాథ్, సూరజ్, అనుదీప్, శ్రీకాంత్, శ్రీనివాస్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

భీమన్న దేవుళ్ల విగ్రహాల ఊరేగింపు

కౌఠ(బీ)లో విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

బోథ్, ఫిబ్రవరి 18: కౌఠ(బీ) గ్రామంలో ఆదివారం కుమారి భీమన్న దేవుళ్ల విగ్రహాలను ఊరేగించారు. ప్రతి ఏటా మాఘ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున గుట్టపై ఉన్న భీమన్న దేవుళ్ల ఆలయంలో పూజలు చేస్తారు. పౌర్ణమికి నాలుగైదు రోజులు ముందుగా విగ్రహాలను గ్రామాల్లో ఊరేగిస్తారు. తప్పెట్ల వాయింపుల మధ్య గ్రామంలోని ప్రతి వీధిలో విగ్రహాలను శోభాయాత్రగా తీసుకెళ్లారు. భక్తులు మొక్కులు చెల్లించుకొని కానుకలు సమర్పించారు. పౌర్ణమికి ఒక రోజు ముందుగా విగ్రహాలను గంగనీళ్ల స్నానం కోసం కుంటాల జలపాతానికి తీసుకెళ్లనున్నారు. కార్యక్రమంలో భక్తులు, పిల్లలు పాల్గొన్నారు.

రైల్వే లైన్ సాధన కమిటీ దీక్షలకు పీడీఎస్‌యూ మద్దతు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : ఆదిలాబాద్ – ఆర్మూర్ రైల్వే లైన్ కోసం నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మడావి గణేశ్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లో రైల్వే లైన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 34వ రోజుకు చేరిన నేపథ్యంలో సంఘం నాయకులతో దీక్షలో కూర్చొని ఆయన సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ నారాయణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి మడావి గణేశ్

భవనాలు శిథిలం..
అద్దె గదులే శరణ్యం

- బోథ్‌లోని కార్యాలయాల తీరు

బోథ్, ఫిబ్రవరి 18 : బోథ్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ భవనాల గోడలు పగుళ్లు తేలాయి. ఫ్లోరింగ్‌లు కుంగిపోయాయి. కార్యకలాపాల నిర్వహణకు అనువుగా లేకపోవడంతో అద్దె గదులే దిక్కయ్యాయి. బోథ్‌లోని గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం సబ్ డివిజన్ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఆదిలాబాద్‌లోని డివిజన్ కార్యాలయంలోని ఓ గదిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. కొత్త భవన నిర్మాణానికి రూ. 50 లక్షలు అవసరమవుతాయని ప్రతిపాదనలు పంపించారు. నిధులు మంజూరు కాకపోవడంతో ఇంకా భవన నిర్మాణ పనులు ప్రారంభించలేదు. ఐదు మండలాలకు సేవలు అందిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో నాలుగు నెలల క్రితం అద్దె భవనంలోకి మార్చారు. ప్రస్తుతం అద్దె భవనం ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనానికి మరమ్మతులు చేపట్టినా ఫలితం ఉండదని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులు చెప్పడంతో కొత్త భవనానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించారు. అవసరమైన నిధులు మంజూరు చేసి కొత్త భవనాల నిర్మాణాలు వెంటనే చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

బోథ్‌లోని ఐసీడీఎస్ కార్యాలయ భవనం

బోథ్‌లోని ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ కార్యాలయ భవనం

విద్యార్థుల ఆరోగ్యంపై పట్టింపేది..?

నార్నూర్ ఆశ్రమోన్నత బాలుర పాఠశాల గేటు ముందు మురుగు కాలువలో పేరుకుపోయిన పూడికతీత

నార్నూర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలలోని చుట్టూ పక్కల పరిశుభ్రత కరువైంది. చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలో పూడికతీత పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వృద్ధి చెందుతున్నాయి. పరిస్థితి ఇలాగే ఉంటే విద్యార్థులకు వ్యాధులు సోకే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా మండల శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది స్పందించి చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువను శుభ్రపర్చాలని విద్యార్థులు కోరుతున్నారు. -నార్నూర్, ఫిబ్రవరి 18

అనాథ శవానికి అంత్యక్రియలు

అంత్యక్రియలు చేస్తున్న స్మైల్ సొసైటీ ప్రతినిధులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడి సంబంధీకులు ఎవరు రాకపోవడంతో ఎస్ఐ ముజాహిద్ స్మైల్ సొసైటీ ప్రతినిధులకు సమాచారం అందించారు. దీంతో వారు ముందుకు వచ్చి ఆదివారం మృతదేహానికి సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సొసైటీ ప్రతినిధులు శ్రీకాంత్, సురేశ్, సంతోష్, బాలాజీ పాల్గొన్నారు.

నాటి జ్ఞాపకాలు నేటికీ పదిలం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : ఆదిలాబాద్ రూరల్ మండలం యాపల్‌గూడలోని ప్రభుత్వ పాఠశాలలో 2003-04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యార్థులందరూ ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తోటి సహచరులు ఇద్దరు ఆర్మీలో సేవలందించడం పట్ల వారిని సన్మానించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను సన్మానించారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

ఇచ్చోడ, ఫిబ్రవరి 18: ఆదిలాబాద్‌లోని రాంలీలా మైదానంలో ఈ నెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని బంజారా సంఘం గౌరవాధ్యక్షుడు చౌహాన్ వినాయక్ రావ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బంజారా సంఘం నాయకులు, ప్రజలు పాల్గొనాలని కోరారు. అనంతరం కరపత్రాలు విడుదల చేశారు. అలాగే సిరికొండ మండలం ధర్మసాగర్ గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని బంజారా సంఘం నాయకులు పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో బంజారా సంఘం మండల ఉపాధ్యక్షుడు రాథోడ్ బాబురావ్, నాయకులు నికేశ్ నాయక్, శివలాల్ నాయక్, ఉత్తమ్, రమేశ్, ప్రకాశ్, దినేశ్, బిక్కు, గణేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలి

మాట్లాడుతున్న నాయకులు

ఉట్నూర్, ఫిబ్రవరి 18 : కేంద్రంలో ఉన్న రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని జిల్లా ప్రజా సంఘాల నాయకులు జాదవ్ రాంకిషన్, నేతావత్ రాందాస్, రామారావ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు ఉద్యమిస్తుంటే వారిని అణగదొక్కే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. కావున ఇటువంటి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ పరం చేయడం, కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాయడం చాలా ప్రమాదకరం అన్నారు. సమావేశంలో నాయకులు బండి విజయ్ కుమార్, గోపాల్‌రావ్, కౌసర్ పాల్గొన్నారు.

నేడు హిందూ వాహిని ఆధ్వర్యంలో శోభాయాత్ర

మాట్లాడుతున్న హిందూ వాహిని జిల్లా సంయోజక్ శ్రీనివాస్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ఈ నెల 19వ తేదీన ఆదిలాబాద్‌లో హిందూ వాహిని ఆధ్వర్యంలో భారీ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా సంయోజక్ ఏన్రాల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోపాలకృష్ణ మఠం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందని, పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సుధీర్, చాణక్య, సాయికిరణ్, నవనీత్, శ్యాం, అక్షయ్ పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం

తాంసి, ఫిబ్రవరి 18 : కప్పర్ల గ్రామంలో చేపడుతున్న రామాలయ నిర్మాణానికి గ్రామస్తులు విరాళాలు సేకరిస్తున్నారు. ఆదివారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ కేమ సదానందం రూ.65 వేలు, మాజీ జడ్పీటీసీ పులి నారాయణ రూ.55 వేలు విరాళంగా గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, మహేందర్, యువకులు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న మాజీ సర్పంచ్ కేమ సదానందం

నేడు రక్తదాన శిబిరం

ఇచ్చోడ(సిరికొండ), ఫిబ్రవరి 18 : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సిరికొండ మండలం పొన్న ఎక్స్‌రోడ్డు సమీపంలోని మైదానంలో శివాజీ మహారాజ్ యూత్, శ్రీరామ్ సేవ ఆధ్వర్యంలో సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అనిల్, సుధాకర్, సూర్యకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయాలని కోరారు.

యూనిఫాం శాఖలతో సమాన వేతనం కల్పించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 18 : అటవీ పరిరక్షణలో అహర్నిశలుగా పని చేస్తున్న అటవీ శాఖ ఉద్యోగుల శ్రమను గుర్తించి ఇతర యూనిఫాం శాఖలతో సమాన వేతనం కల్పించాలని సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజ్మీరా నరేశ్, ప్రశాంత్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పీఆర్సీలో అటవీ శాఖ ఉద్యోగులకు సరైన వేతనం లేదన్నారు. 24 గంటల పాటు అటవీ రక్షణలో అందుబాటులో ఉంటున్న ఉద్యోగులకు సరైన వేతనం లేక అప్పుల పాలవుతున్నారని తెలిపారు. విద్యార్హతలు, డ్యూటీ చార్ట్ పూర్తి స్థాయిలో పరిశీలించి వేతన సవరణ చేయాలన్నారు. విధి నిర్వహణలో గాయపడ్డ, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే నిధులు పెంచాలన్నారు. ఉద్యోగులకు నగదు రహిత వైద్య సేవలు అందించాలని వాటి పరిమితి పెంచాలని కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణనాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అమర్‌సింగ్, జాయింట్ సెక్రటరీ సాయి, కోశాధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సభ్యులకు సన్మానం

ఎన్నికైన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న సభ్యులు

ఎదులాపురం, ఫిబ్రవరి18: భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన విఠల్ బుక్టే, కమిటీ సభ్యులను ఆదివారం జిల్లా కేంద్రంలోని అశోక్ బుద్ధ విహార్‌లో సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ముందుగా గౌతమ బుద్ధుడు విగ్రహానికి, అంబేద్కర్, రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు విఠల్ బుక్ట్ మాట్లాడుతూ బుద్ధ విహార్‌కు సంబంధించిన సమస్యలు రాష్ట్ర స్థాయికి నివేదిస్తామన్నారు. జిల్లాలోని అన్ని కమిటీలు పూర్తి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞా కుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు దయానంద్ కాంబ్లే, రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి దయాబాయి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యవర్గ సభ్యులు భారత్ గైక్వాడ్, రాజు, నాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

శనగ పంటకు నిప్పంటించిన దుండగులు

జైనథ్, ఫిబ్రవరి 18 : మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సాదీక్ పొలంలో నిల్వ ఉంచిన 25 క్వింటాళ్ల శనగ పంట కుప్పకు శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీంతో శనగ కుప్ప పూర్తిగా కాలి బూడిదైంది. సదరు రైతు ఆదివారం ఉదయం పంట పొలానికి వెళ్లి చూడగా శనగ కుప్ప పూర్తి కాలిపోయి ఉండగా వెంటనే ఎస్ఐ పురుషోత్తంకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకొని రైతుతో వివరాలు అడిగి తెలుసుకొని కేసు నమోదు చేశారు.

కాలి బూడిదైన శనగ పంట కుప్పను పరిశీలిస్తున్న పోలీసులు, నాయకులు

హీరాసుక జయంతిని విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 18 : మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఈ నెల 26వ తేదీన నిర్వహించే హీరాసుక జయంతిని విజయవంతం చేయాలని ప్రధాన్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు దుర్వ నగేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం మార్కెట్ యార్డులో నిర్వహించే జయంతి సభ స్థలాన్ని పరిశీలించారు. ఈ జయంతి ఉత్సవాలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ వస్తున్నట్లు తెలిపారు. జయంతి ఉత్సవాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రధాన్ సమాజ్ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌రావ్, ప్రధాన్ గూడ పటేల్ జ్ఞానేశ్వర్, సమాజ్ పెద్దలు మడావి విశ్వనాథ్, యాదవ్‌రావ్, సోయం రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎద్దుల దొంగలు అరెస్ట్

భీంపూర్, ఫిబ్రవరి 18 : భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన రైతు వెంకటరెడ్డి ఎద్దుల జతను ఆగంతకులు ఈ నెల 15వ తేదీన రాత్రి కొట్టాల నుంచి దొంగలించారు. బాధిత రైతు భీంపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ప్రదీప్‌కుమార్, సిబ్బంది ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాల పుటేజీలు పరిశీలిస్తూ విచారణ చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున భీంపూర్‌లో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో సంతోష్, భీంరాశ్ ఎద్దులతో వెళ్తుండగా పట్టుకున్నారు. విచారించగా తాము గుంజాలకు చెందిన వారమని తెలిపారు. కాగా ఎద్ద దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని, బాధిత రైతుకు ఎద్దులను అందజేశామని ఎస్ఐ తెలిపారు. పోలీసులకు బాధిత రైతు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

భీంపూర్, ఫిబ్రవరి18: భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన గణేశ్ అనే వ్యక్తి ఆదివారం పోలీసు విధులకు ఆటంకం కలిగించినందుకు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తిస్తూ ట్యాబ్‌ను ధ్వంసం చేశాడు. పరారీలో ఉన్న గణేశ్‌ను పట్టుకుంటామని ఎస్ఐ ప్రదీ

జావెలిన్ త్రో పోటీలో స్వర్ణ పతకం సాధించిన యువకుడు

స్వర్ణ పతకం సాధించిన లింగు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 18 : గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో నిర్వహిస్తున్న 19వ జాతీయ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ పోటీల్లో ఆదిలాబాద్‌కు స్వర్ణ పతకం లభించింది. అండర్ -14 జావెలిన్ త్రో పోటీలో జిల్లాకు చెందిన యర్మ లింగు 57.27 మీటర్లు జావెలిన్ విసిరి స్వర్ణ పతకం సాధించినట్లు జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ రాజేశ్, కోచ్ మేనేజర్ లక్ష్మీరామ్, వీజీఎస్ రాకేశ్ తెలిపారు. స్వర్ణ పతకం సాధించిన లింగుకు పలువురు అభినందనలు తెలిపారు.

20 నుంచి పిప్పల్‌కోటిలో బ్రహ్మోత్సవాలు

భీంపూర్, ఫిబ్రవరి 18 : పిప్పల్‌కోటి గ్రామంలోని వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 22 వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ ఉత్సవాలకు గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి, రామకృష్ణ మహారాజ్ హాజరవుతారని పేర్కొన్నారు. జిల్లా, మహారాష్ట్ర నుంచి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు.